# వార్తా ప్రకటన

03-09-18

అక్టోబర్ చివరినాటికి రాష్ట్రంలోని చివరి ఆవాసానికి నల్లాతో నీళ్లు ఇచ్చే ప్రక్రియ పూర్తి కావాలన్నారు RWS&S ఈ.ఎన్.సి కృపాకర్ రెడ్డి. ఏఈఈ, మండల వారీగా నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా ఇంట్రా పనులు పూర్తి చేయాలన్నారు. ఎర్రమంజిల్ లోని ఆర్.డబ్ల్యూ.ఎస్ కార్యాలయంలో ఇవాళ అన్ని జిల్లాల మిషన్ భగీరథ అధికారులతో ఈ.ఎన్.సి కృపాకర్ రెడ్డి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. సబ్ డివిజన్ వారీగా మిషన్ భగీరథ పనుల పురోగతిని సమీక్షించారు. మరో నాలుగైదు రోజుల్లో రాష్ట్రంలోని ప్రతీ ఆవాసానికి బల్క్ గా శుద్ధిచేసిన నీళ్లు సరాఫరా అవుతున్నందున ఇక గ్రామాల్లోని అంతర్గత పనులపై దృష్టి పెట్టాలన్నారు. OHSR నిర్మాణాల్లో మరింత వేగం పెంచాలన్నారు. ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చే రోజు వారీ టార్గెట్ లను పూర్తిచేయాలన్నారు. వర్షాలతో అంతర్గత పైప్ లైన్ పనులకు కొంత అంతరాయం కలిగినప్పటికీ, త్వరగా పూర్తిచేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. వీటితోపాటు ఇప్పటికే ఉన్న పాత OHSR లకు ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్.డబ్ల్యూ.ఎస్ సలహాదారులు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజనీర్లు విజయపాల్ రెడ్డి, విజయప్రకాశ్, చక్రవర్తి, శ్రీనివాస్, వినోభాదేవి, చిన్నారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కన్సల్టెంట్లు నర్సింగరావు, సురేష్ కుమార్, నందారావు, కృష్ణారెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ
ఇంటింటికి తాగునీరు, ఇల్లాలి కష్టాలు తీరు